


# మనసులోని మర్మం

కప్పగంతుల శ్రీకృష్ణ బహదూర్

**తూర్పున తెల్లవారుతోంది. పక్షులు కిలకిలా చప్పుళ్ల చేస్తూ కోలాహలంగా ఉ న్నాయి. హాయిగా మంచం మీద పడుక్కున్న రాజుకు మెలకువ వచ్చింది. కానీ, బద్ధకంగా ఉంది. మంచం వదలాలని లేదు. నిద్ర లేచీ వాడు చేసేదేమీ లేదు. పరీక్ష లైపోయాయి. స్కూలుకు వేసవి సెలవులు ఇచ్చేశారు. వాడికి ఉన్న ఒకరిద్దరు స్నేహితులు ఊళ్లకు వెళ్లారు**

. ఆడుకోడానికి కూడా ఎవ్వరూ లేరు, ఏమీ లేదు. పైగా వాడు అం తగా ఆటలాడే పిల్లాడూ కాదు.

రాజు వయసు పదమూడేళ్లు. ఆత్మాభిమానం కలవాడు. సిగ్గు పడుతూ ఉండే చిన్నవాడు. ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కాలం గడుపుతూంటాడు. వయసుకు మించిన విషయాలు చదివే ఆ అబ్బాయికి విచిత్రమైన ఆలోచనలు కలుగుతూం టాయి. అందు వలన కొంచెం గంభీరంగా కనబడ తాడు.

నిజానికి ఆ కుర్రాడికి తగిన తల్లిదండ్రుల ప్రేమ దొరకట్లేదు. సిగ్గరి గనుక తోటి పిల్లలతో కలవ లేదు. ఉత్సాహంగా అందరిలా సంతోషంగా ఉండలేడు. అమ్మానాన్నలు ప్రోత్సాహం చూపకపోవడం వలన వాడి కి సంతోషం లేదు. అందు చేత వాడికి సంతోష మంటే ఏమిటి. అది ఎలా కలుగుతుంది? అని జిజ్ఞాస పట్టుకుంది.

సంతోషం అనేదిఎప్పుడూ ఉండాలంటే ఏం చెయ్యాలి? అని తెలుసుకోవడమే వా డి ప్రథమలక్ష్యం అయిపోయింది.

రాజు తండ్రి శేషగిరి ఒక గుమాస్తా. అతను పని చేస్తున్నది ఒక బట్టల దుకాణంలో. దుకాణం యజమాని దయాదాక్షిణ్యాలు లేని వ్యాపారి, పిసినిగొట్టు. అతని దగ్గర గొడ్డుచాకిరి చేస్తూ, ఎదుగూబొదుగూ లేని జీతంతో నానా అవస్థలు పడుతున్నా డు శేషగిరి.

బట్టల దుకాణానికి వచ్చి. ఉన్న చీరలన్నీ అర

ల్లోంచి తీయించి చూసి, ప్రాణం విసుగెత్తించి, చివరికి ఒక తక్కువ ఖరీదు చీరని ఎంచి, దాని ధర తగ్గించి ఇవ్వమని గీచి గీచి బేరమాడి, యజమాని ఒప్పుకునే దాకా తను ఉసూరుమంటూ నిలబడి చూస్తుంటే, చివరికి గెలిచి సంతోషంగా వెళ్లే ఆడవాళ్లను చూస్తే అతనికి కడుపు మంట. పొద్దున్నే ఎనిమిదింటికి వెళ్లి, రాత్రి ఎనిమిదింటికి కోపం, అలసట, నీరసంతో ఇంటికి వచ్చే అతనికి ఎవర్ని చూసినా, ఎవరు మాట్లాడినా చంపేయాలనిపిస్తూంటుంది.

అటువంటి మనిషి కొడుకును ఎలా పెంచుతాడు, ఏ మాత్రం ప్రేమ చూపించగలడు గనుక?

రాజు ఒక రోజు అమాయకంగా తండ్రి నడిగాడు - "నాన్నా, సంతోషం అనేది ఎలా వస్తుంది?" అని.

శేషగిరి గయ్యిమన్నాడు-"మన లాంటి దరిద్రులకి సంతోషం అనేది రాదు. అదం తా డబ్బున్న వాళ్లకే వస్తుంది. మనకి రాని విషయాల గురించి అడిగితే నిన్ను చంపేస్తాను. ముందు నీ మొహానికి చదువు వస్తుందా అని ప్రయత్నించు. సంతోషం ఎలా వస్తే ఎందుకు? వచ్చినా దాన్ని పెట్టుకుని ఏ దుస్తామే గానీ, మనకి అది బాగుపడ్డానికి ఉపయోగ పడదు!"

తండ్రి మాటలు వాడికి ఏమీ అర్థం కాలేవు. మళ్లీ అడిగితే తంతాడని మాత్రం బాగా అర్థ మైంది. ఇంక మళ్లీ అతన్ని ఇలాంటి ప్రశ్న వెయ్యలేదు వాడు.

రాజు తల్లి వసంత ఒక అడ్వకేటు ఆఫీసులో టైపిస్టు. అడ్వకేటు ఆఫీసులో చేరితే అతను రోజంతా కోర్టులో ఉంటాడు, తనకి పనేమీ ఉండదని భ్రమ పడి ఉద్యోగంలో చేరిందామె. తీరి చూస్తే, ఏడుపుగొట్టు క్లయింట్లు, పేచీకోరు వ్యవహారాలు, ప్రతిదీ రాతకోతల్లో ఉండడం, ఉన్నవీ, లేనివీ టైప్ చేస్తూ, అదీ ఊపిరి సలపకుండా రోజంతా టైప్ చేస్తుండడంతో, ఆమె వేరే ఉద్యోగం వెతుక్కోడానికి కూడా తీరిక లేకుండా ఉంది. జీతమూ తక్కువే! ఎలాగో వేరే చోట ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసింది కాని, ఏవీ రాలేదు. నిరాశతో ఆమె రోజులు గడిపేస్తోంది. ఆమెను సంతోషం ఎలా వస్తుందని అడిగా డు రాజు.

"మనకి తెలియని విషయాలు, అర్థం కాని విషయాలు, మన లాంటి వాళ్లకి దొర కని విషయాల గురించి ఆలోచించకు, అడగకు! లెక్కలు సరిగ్గా రావట్లేదు అంటు న్నావు కదా. ముందు లెక్కలు ఎలా వస్తా యో నేర్చుకో" అంది వసంత పెద్ద నిట్టూర్పు విడుస్తూ.

రాజుకు ఆమె మాటలు రుచించ లేదు. విసుగ్గా వెళ్లి పోయాడు. వాడికి రాముల వారి గుళ్లో పూజారి ఎప్పుడూ నవ్వుతూ అందర్నీ పలకరించి మాట్లాడ్డం గుర్తొచ్చింది. 'ఈయన ఎప్పుడూ సంతోషంగా ఉంటాడు కదా. ఆయన్ని సంతోషం అంటే ఏమిటో అడిగి చూద్దాం' అనుకున్నాడు. ఒక ఆదివారం అడిగేశాడు కూడా.

పూజారి పెద్దగా నవ్వాడు. "సంతోషం అంటే ఆనందం. ఆనందంలో రకాలున్నా యి. సత్, చిత్, పరమ అనేవి మూడు. సత్ నుంచి సదానందం, చిత్ నుంచి చిదానందం, పరమ నుంచి పరమానందం అనేవి ఏర్పడుతాయి. అన్నిటిలోనూ ఉత్తమమైన ది పరమానందం. ముందు పరమానందం గురించి తెలుసుకోవడమే మేలు" అంటూ గంభీరంగా ఆరంభించి, మధ్యలో గొంతు సవరించుకోడానికి ఆగాడు పూజారి.

అప్పటికే రాజు ఆయన్ని పిచ్చివాడా అని భయం భయంగా చూస్తున్నాడు. "నేను స్కూల్‌కు వెళ్లాలండీ. టైమ్ అవుతోంది. ఇంకో రోజు మీరు చెప్పేది వింటాను.'
'

పూజారి తలూపాడు. రాజు ఒక్క పరుగులో అక్క ణ్నుంచి మాయమయ్యాడు.

'అవునూ, ఆదివారం స్కూలేమిటి?' ఆలోచనలో పడ్డాడు పూజారి.ఆయనకు అర్థమైంది. ఒక్క సారి నవ్వుకున్నాడు. "ఊఁ, నా మాటలు ఈ చిన్నవాడికి అర్థం కాలేదు. తెలివిగా తప్పించుకున్నాడు. ఇహనైనా నేను వినే వాడి వయసు, మనఃపరిపక్వత చూసి ఏ విషయమైనా వివరించాలి" అ నుకున్నా డాయన.

రాజు సందేహం చాలా రోజుల వరకూ తీర లేదు. ఎప్పుడు, ఎవరు చెప్తారా అని చూస్తున్నాడు.

ఆ రోజు బద్ధకంగా మంచం మీద పడు క్కున్న వాడికి హఠాత్తుగా పక్కింటి కుక్క మొరగడం వినిపించింది. ఎప్పుడు పక్కింటి కుక్క మొరిగినా దాని యజమాని, పక్కింటి సీతారామయ్య కూడా దాని నోరు కట్టేయడానికి తనూ మొరుగుతుంటాడు.

"జూలీ! ష్, క్వయిట్!" అరుస్తున్నాడు సీతారామయ్య.

'కుక్కలకి ఎప్పుడూ జూలీ, టామీ, సీజర్ అని పేర్లెందుకు పెడతారో? మన హిందువుల పేర్లు పెట్టరే! ప్రతాప్, వీరూ ఇ లాంటివి పెట్టుకోవచ్చుగా!' అనుకున్నా డు రాజు.

పక్కింటికి ఎవరో కొత్త మనుషులు వచ్చారు. అందుకే కుక్క మొరిగింది. సీతారామయ్య వచ్చిన వాళ్లతో మాట్లాడాడు. ఆ తర్వాత అంతా నిశ్శబ్దం అయింది. రాజు ఇంకొంత సేపు పడుక్కుందాం అనుకున్నా డు. ఇంతలో వాళ్లమ్మ వసంత వాడిని పిలిచింది.

"రాజూ! ఎవ రొచ్చారో చూడు. రా త్వర గా!"

రాజు గబగబా లేచాడు. వాళ్లమ్మ దగ్గరికి వెళ్లాడు. ఎదురుగుండా నవ్వుతూ ఒక కొత్త మనిషి నిలబడి ఉన్నాడు.

"రాజూ! ఆయన నీకు మావయ్య అవుతార్రా! మనింట్లో రెండ్రోజులు ఉంటారు" అంది వసంత.

"హలో రాజూ, నా పేరు ప్రకాష్. ఈ రెండ్రోజులూ మనం జాలీగా ఈ ఊరు చూద్దాం. నీకు సెలవులే కదా!" అన్నాడు ప్ర కాష్.

'పక్కింటికి వెళ్లింది ఈయనే కాబోలు' అనుకుని, పైకి, "సెలవులే అంకుల్" అన్నాడు రాజు.

అప్పుడే శేషగిరి ఆ గదిలోకి వచ్చాడు. అతనూ, ప్రకాష్ పలకరించుకుని మాట్లా డుకోసాగారు.

రాజు మొహం కడుక్కోడానికి వెళ్లాడు.

✸ ✸ ✸

ఆ రోజూ, మర్నాడూ రాజూ,ప్రకాష్ ఆ ఊళ్లో ఎన్నో చోట్లకి వెళ్లారు. ఆ చిన్న పిల్లాడికి ఇష్టమైన



## నిజాయితీపరుడు!



ఫ్రెడరిక్ కౌంటి(న్యూయార్క్ డిస్ట్రిక్ట్)లో వాటర్ అండ్ సూవర్ డిపార్ట్ మెంట్‌లో పనిచేసే టాడ్ కెన్నెడి (41) తన భార్యతో ఓ రెస్టారెంట్ కెళ్ళి కారు పార్క్ చేసి దిగితే, నాలుగడుగుల దూరంలో ఓ సంచీ కనబడింది. తీసి చూస్తే అందులో అంగుళం పరిమాణంతో చాలా పొట్లాలున్నాయి. ఒకటి విప్పి చూస్తే అందులో 10-12 వజ్రా లున్నాయి. వాటి మొత్తం విలువ పాతికవేల డాలర్లు. టాడ్ భార్య అనారోగ్య కారణంగా ఉద్యోగం చేయడంలేదు. ఏడాదికి 30,000 డాలర్లు సంపాదించే టాడ్‌ది బొటాబొటి ఆదాయం. అయినప్పటికీ నిజాయితీ అతని రక్తంలో ఉందికాబట్టి మొత్తం 220 వజ్రాలు ఉన్న ఆ సంచీని 10 నిమిషాల్లో పోలీస్ స్టేషన్‌కి వెళ్లి అప్పగించాడు. సెల్ఫ్ ఎంప్లాయిడ్ నగల వ్యాపారి వాటిని పోగొట్టుకున్నాడు. అతన్ని ట్రేస్ చేసి వాటిని పోలీసులు అతనికి అందించారు. ఆ రెస్టారెంట్‌లో అతను తన భార్యతో భోజనం చేసి ఇంటికి వెళ్తూ, కారు తాళం చెవులు తీస్తూండగా ఆ డైమండ్స్ సంచీ కిందపడటం చూసుకోలేదు. 200 డాలర్లు బహుమతిగా అతనివ్వజూపినా, "నేను చేసిన పని విలువ అంత కా"దంటూ టాడ్ దాన్ని నిరాకరించాడు.

పృథ్వీరాజ్

వస్తువులు కొనిచ్చి, చాక్లెట్లు, ఐస్ క్రీమ్‌లూ తినిపించి, నవ్వుతూ కబుర్లు చెప్తూ ప్రతి నిముషం సంతోష పరిచాడు ప్రకాష్.

ఆ రాత్రి ప్రకాష్ తిరుగు ప్రయాణం చెయ్యబోతున్నాడు. అందుకని కొంత సేపు అతనితో కబుర్లు చెప్పుకోవాలని శేషగిరి, వసంత త్వరగా ఇంటికి వచ్చారు. పెద్దవాళ్లంతా నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు. రాజు మౌనంగా కూర్చుని ప్రకాష్‌నే చూస్తున్నాడు. కొంత సేపటికి ప్రకాష్ రాజు వైపు చూశాడు. గంభీరంగా, మౌనంగా కూర్చుని చూస్తున్న ఆ పసివాడిని చూసి పలకరింపుగా నవ్వాడు.

"ఏం రాజూ, ఏమి టాలోచిస్తున్నావు? నేను వెళ్లి పోతున్నానని దిగులుపడుతున్నావా?" అన్నాడు ప్రకాష్.

'అంకుల్, నాకు మీరు ఎప్పుడూ సం తోషంగా ఉండడమే కనిపిస్తోంది. నాకు సంతోషం అంటే ఏమిటో తెలీదు. ఎవరిని అడిగినా చెప్పట్లేదు. మిమ్మల్ని అడిగితే మీరు చెప్పగలరా అని ఆలోచిస్తున్నాను. ఎ ప్పుడూ సంతోషంగా ఉండడం ఏం చేస్తే వ స్తుంది అంకుల్?' సీరియస్‌గా అడిగాడు రాజు.

శేషగిరి, వసంత తమ కొడుకు వైపు వింతగా చూశారు. ప్రకాష్ కూడా కొంత ఆశ్చ ర్యంగా చూశాడు.

"వీడేమిటో వింత వింత ప్రశ్నలు వేస్తాడు ప్రకాష్! వీడిని పట్టించుకోకు!" అన్నాడు శేషగిరి.

"కాదు కాదు. సున్నితమైన మనసు, సున్నితమైన మేధ ఉన్నాయి మీ వాడికి. వయసు, అనుభవం లేవు గనుక అర్థం చేసుకోలేకపోతున్నాడు. సరిగ్గా చెప్తే అర్థం చేసుకుని మనోవికాసంతో బాగుపడతాడు" అన్నాడు ప్రకాష్.

"అయితే వివరంగా చెప్పు. మేమూ అర్థం చేసుకుంటాం" అంది వసంత నవ్వుతూ.

"సంతోషం మనసులోని మర్మం. దా న్ని సరిగ్గా తెలుసుకోవాలి. సంతోషం అనేది ఒక మనఃస్థితి. అది అన్ని సమయాల్లోనూ ఉండదు. కష్టం కలిగినప్పుడు మనసు బాధ పడుతుంది. అయితే, ఆ బాధ నుంచి బయటపడ్డం అలవాటు చేసుకోవాలి. ఎంత త్వరగా బయట పడితే అంత మేలు మనకి. అప్పుడు మిగిలేది సంతోషమే కదా! మన మనసునీ, మన ఆలోచనలనీ మన అదుపులో ఉంచుకోవాలి. కోపం, ద్వేషం, భయం, స్వార్థం, అసూయ, అహంకారం, మన మీద మనకే జాలి, కష్టాలన్నీ నాకే అనే దిగులుతో కూడిన ఏడుపుగొట్టు స్వభావం - ఇవన్నీ సంతోషాన్ని దూరం చేస్తాయి. ఎదుటి మనిషి బలహీనతలని భరించే ఓర్పు, పనిలో శ్రద్ధ, ఇతరులు చేసే చిన్న చిన్న పొరపాట్లనీ, అవమానాల్నీ క్షమించే సహనం, మం చి రోజులు వస్తాయనే ఆశావాదం, కష్టాలొచ్చినప్పుడే ధైర్యంగా తట్టుకోవాలి అనే దృక్పథం ఏ మనిషైతే అలవాటు చేసుకుంటాడో అతను లేక ఆమె సంతోషంగా ఉం టారు.

"అస్తమానం, పూర్తి సంతోషంగా ఉండడం ఎవరికీ సాధ్యం కాదు. కానీ, ఏది జరిగినా సంతోషించేలా ప్రవర్తిస్తే బాధ ఎగిరిపోయి, మళ్లీ హాయిగా ఉండే మనః స్థితికి వచ్చేస్తాం. మనకి సంతోషం కలిగేలా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇత రులకు బాధ కలగకుండా చూసుకోవాలి. వీలైతే ఇతరులనీ సంతోషపరచాలి. ఇంకా చెప్తూంటే ఎన్నో చెప్పవచ్చును. కానీ, సారాంశం ఇదే అవు తుంది. చెప్పింది అర్థమైందా, రాజూ?" అన్నాడు ప్రకాష్ చిరునవ్వుతో.

"అర్థ మైంది అంకుల్. సంతోషంగా ఉండడం కష్టపడి నేర్చుకోవలసిన విషయమని తెలిసింది" అన్నాడు రాజు కొంటెగా.

వాడి మాటలకి అందరూ మెచ్చుకోలుగా చూస్తూ పకపకా నవ్వారు.